కథ

# కోడలు పిల్ల

"అమ్మాయ్ సునీతా!''

"ఆ.. రండి పిన్నిగారూ!''

అంటూ హాల్లోకొచ్చింది వంటగదిలో నుంచి సునీత.

"ఏం చేస్తున్నావమ్మా ''

"వంట పనిలో ఉన్నానండి''

"ఏవిటో ఎప్పుడూ ఏదో పనిచేస్తుంటావు. అసలు విసుగయినా రాదా నీకు!''

"నేనేమీ పరాయి ఇంట్లో పనిచేయడం లేదు కదా పిన్నిగారూ! నిజానికి ఏ పనీ లేకపోతేనే విసుగు పుడుతుంది నాకు. అందుకే అత్తయ్య వద్దన్నా నేనే ఏదో ఒక పని కల్పించుకుంటాను'' అని తేలిగ్గా నవ్వింది సునీత.

"అవునవును! అవునూ మీ అత్తగారేరి?''

"అత్తయ్య, మామయ్య షాపింగ్‌కి వెళ్లారండి''

సుందరమ్మ "హవ్వ!'' అని బుగ్గలు నొక్కుకుని "పిదపకాలం. పిదపబుద్ధులు'' అంది ఆశ్చర్యంగా.

"ఇప్పుడేమైంది పిన్నిగారూ'' సునీత విస్మయంగా అడిగింది.

"అయ్యో ఇంకా ఏం కావాలమ్మా. మీ అత్తగారికి అంత వయసొచ్చినా చిన్నపిల్లే అనుకుంటుందింకా. అదీ సరే కానీ ఈరోజు నీ పుట్టినరోజు కదా. నిన్ను కూడా తీసుకెళ్లలేకపోయిందా!''

"అబ్బే! అత్తయ్యగారు రమ్మన్నారు కానీ నాకే వెళ్లాలనిపించలేదు. సాయంత్రం ఆయన ఆఫీసు నుంచి వచ్చాక గుడికెళ్లి అటునుంచి అటు అలా సినిమాకెళ్దామన్నారండి.''

"చాలా మంచిపని చేశావమ్మాయ్! గొప్పింటి పిల్లవు ఇలాంటి చిల్లరమల్లర షాపింగ్‌లకు నువ్వెందుకు వెళ్లడం. అందుకే నువ్వేం చేసినా ముచ్చటగా ఉంటుంది'' అని. "అవునూ! ఇల్లు దొరికిందా లేదా?'' అని అడిగింది సుభద్రమ్మ.

"ఇల్లా? ఎవరికండి?''

నోరింత చేసుకుని సుభద్రమ్మ "అంతా నాకు తెలుసమ్మా. మీ అత్తగారు నాతో చెప్పిందిగా'' అంది.

"ఏ విషయమండీ?''

"అదేనమ్మా! వేరే కాపురం విషయం'' స్వరం తగ్గించి సునీత వైపు ప్రశ్నార్థకంగా చూసింది సుభద్రమ్మ.

"ఎవరికండీ వేరే కాపురం?'' అప్రయత్నంగా సునీత గొంతులో రవ్వంత విసుగు చోటుచేసుకుంది.

"ఎవరికో వేరే కాపురం అంటే నేను నిన్నే ఎందుకు అడుగుతానమ్మా'' అని అంతలోనే మాట సర్దుకుని 'అయ్యో! పాపిష్టిదాన్ని నా నోట్లో ఏమీ దాగదమ్మా. అది సరేగానీ ఈ పూట ఏం కూరలు చేస్తున్నావు?' అని తప్పించుకోబోయిన సుభద్రమ్మని వదల్లేదు సునీత.

"పిన్నిగారూ! మీ మాటలు నాకేం అర్థం కావడం లేదు. దయచేసి మీరు చెప్పదలుచుకున్నదేదో కాస్తంత వివరంగా చెబుతారా?'' అని ప్రాధేయపూర్వకంగా అడిగింది సునీత.

చుట్టూ ఒకసారి పరికించి చూసి సునీతకు దగ్గరగా జరిగి "ఇదే అన్యాయం నా కూతురికి జరిగితే చూస్తూ ఊరుకోగలనా. నువ్వూ నా కూతురులాంటిదానివే. మీ అత్తగారు నీతో ఎలా నడుచుకుంటోంది?'' అని ప్రశ్నించింది సుభద్రమ్మ.

"చాలా బాగా చూస్తున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే నన్ను తమ కన్న కూతురుకంటే ఎక్కువగా ఆదరిస్తున్నారు'' అంటుంటే సునీత మాటలో ఒక విధమైన తృప్తి ఉండడం గమనించింది సుభద్రమ్మ.

"చూశావా! నువ్వు పట్టి అమాయకురాలివి కాబట్టి అదంతా ఆవిడ మంచితనమే అనుకుంటున్నావు. కానీ ఆ మంచితనం వెనుక పొంచి ఉన్న అసలు రూపాన్ని నువ్వు చూడలేకపోతున్నావు. అదంతా తెచ్చిపెట్టుకున్న నటనమ్మా''

సుభద్రమ్మ చెప్పేదేమిటో అర్థంకాక ఆశ్చర్యంతో తలమునకలవుతూ అడిగింది సునీత. "పిన్నిగారూ! ముందు అసలు విషయం చెప్పండి!''

"అదే చెబుతున్నానమ్మా. మొన్న సాయంత్రం నువ్వు, మీ ఆయన బయటికెళ్లారు కదా. మీ అత్తగారు అప్పుడు నన్ను పిలిచి అంతా చెప్పింది. అబ్బాయి, నువ్వు మణులూ, మాణిక్యాలేమీ కోరలేదు కదా! అందుకే ఒప్పుకోమని నేను కూడా నచ్చచెప్పి చూశాను కానీ ఆవిడ ఈ విషయంలో ఎవరి మాట వినేటట్టు లేదు'' అని ఒకసారి సునీత మొహంలోకి చూసి తిరిగి కొనసాగించింది. "నువ్వు మీ ఆయన వేరే కాపురం వెళ్లిపోవాలనుకుంటున్నారట కదా. ఆ విషయంలో చాలా ఖచ్చితమైన నిర్ణయాలు తీసుకుంటోంది మీ అత్తగారు''

"అబ్బే! ఆయన, నేను ఈ విషయం ఎప్పుడూ మాట్లాడుకోలేదు పిన్నిగారూ'' అమాయకంగా చెప్పింది సునీత.

"అయ్యో! అంతా నా నోటితోనే నీకెలా చెప్పేది? నువ్వు, మీ ఆయన ఎప్పుడూ అనుకోకపోయినా మీ పెళ్లైన నాటినుంచి మీ అత్తగారికి, మీ ఆయనకి మధ్య ఈ విషయం నీకు తెలియకుండా నలుగుతోంది పాపం! అబ్బాయి ఎంత బ్రతిమిలాడినా ఆవిడ ససేమిరా అంటోంది''


"ఆయనకి వేరే కాపురం ఉద్దేశ్యమున్నట్టే ఇంతవరకూ నాకెప్పుడూ చెప్పలేదండి'' అంది సాలోచనగా సునీత.

"అది తెలివైన మగవాడు చేసే పని, ముందుగా తల్లిదండ్రుల్ని ఒప్పించి ఆ తర్వాత నీకు చెప్పాలనుకున్నాడేమో. లేకపోతే ఈ విషయంలో నీకు, మీ అత్తగారికి మనస్పర్థలొస్తాయని అబ్బాయి ఆలోచన. కాని ఎంత చెప్పినా మీ అత్తగారు ఒప్పుకుంటేనా? మీరు వేరే కాపురానికి వెళ్లిపోతే వేలకివేలు జీతం తెచ్చి చేతుల్లో పోసేవాడు దూరమైపోడా!'' అని దీర్ఘాలు తీసి సునీతను పరిశీలనగా చూసింది సుభద్రమ్మ.

తను ఆశించిన మార్పేదో లీలగా కనిపించినట్టై కాస్తంత తృప్తి నిండిన స్వరంతో "అమ్మాయ్! లేనిపోని ఆలోచనలన్నీ పెట్టుకుని మనసు పాడుచేసుకోకు. నువ్వు తెలివైన దానివి కాబట్టి ఏం చెయ్యాలో ఆలోచించి చప్పున చేసెయ్యి. ఎందుకంటే ఈ విషయాలన్నీ నీకు తెలుసునని మీ అత్తగారు గ్రహిస్తే నిన్ను ప్రశాంతంగా ఉండనివ్వదు. నా తల్లీ పుట్టినరోజు పూటైనా సంతోషంగా ఉండు.'' అని నొచ్చుకుంటూ సునీత మొహంలో మారుతున్న రంగుల్ని తృప్తిగా చూసుకుంటూ, లోలోపల నవ్వుకుంటూ వెళ్లిపోయింది పక్కింటి సుభద్రమ్మ.

రకరకాల ఆలోచనలతో సతమతమవుతూ వంట ముగించి స్వెట్టర్ అల్లుతూ కూర్చుంది సునీత.

పార్వతమ్మ దంపతులు షాపింగ్ నుంచి తిరిగివచ్చి కోడలి మెడలో బంగారు నెక్లెస్‌ను పుట్టినరోజు బహుమతిగా అలంకరించి నిండుమనసుతో ఆశీర్వదించారు.



. సరిగ్గా ఆ క్షణమే సునీత మనసులో ఒక ఆలోచన చోటుచేసుకుంది.

★ ★ ★

''వదినగారూ ఎక్కడున్నారు?''

''ఆఁ... వస్తున్నా'' అంటూ లోపలి నుంచి బయటికొచ్చి ''రండి వదినగారూ'' అని సుభద్రమ్మను లోపలికి ఆహ్వానించింది పార్వతమ్మ.

''ఇంకా వంట పూర్తికాలేదా వదినా?''

''అం...పోవచ్చింది. ఏమిటీ విశేషం. అబ్బాయి తరచూ ఉత్తరాలు రాస్తున్నాడా?'' అని ప్రశ్నించింది పార్వతమ్మ.

''ఆఁ రాస్తున్నాడొదినా నా బిడ్డకి నేనంటే పంచప్రాణాలనుకో. ఆ మాయదారి విజయవాడకి ట్రాన్స్‌ఫర్ అవ్వడం వలన కానీ లేకపోతే నన్ను వదిలి వెళ్లడం వాడికసలు ఇష్టమే లేదు'' బాధగా చెప్పింది సుభద్రమ్మ.

సుభద్రమ్మ కొడుకు తల్లితో వేగలేక కావాలనే విజయవాడ ట్రాన్స్‌ఫర్ చేయించుకొని వెళ్లిపోయాడన్నది బహిరంగ రహస్యం. ఆ విషయం చుట్టుప్రక్కల వారందరికీ తెలుసన్నదే సుభద్రమ్మకింకా జీర్ణంకాలేదు. అది గుర్తొచ్చి తనలో తాను చిన్నగా నవ్వుకుంది పార్వతమ్మ.

''ఏవిటీ నీలో నువ్వే నవ్వుకుంటున్నావు?'' అని ''అవును వదినా కోడలేది?'' అని ఇల్లంతా కలియచూస్తూ ప్రశ్నించింది.

''నరసమ్మగారి మనవరాలికి పెళ్లిచూపులని చెప్పి వాళ్ళ స్నేహితురాలొచ్చి తీసుకెళ్లింది'' అంది పార్వతమ్మ.

''ఎవరూ వస్తా? ఆ పొడవుగా ఉండే అమ్మాయేనా?''

''అవును. ఆ అమ్మాయి పేరు శ్రీదేవి''

'పెళ్లా, పెళ్లి చూపులా! ఈ కాలం పిల్లల్ని అసలు నమ్మకూడదు వదినా' స్వగతంగా అనుకుంది సుభద్రమ్మ.

''ఏమిటొదినా అంటున్నావు?''

''అబ్బే, ఏమీ లేదొదినా!''

''ఏమీ లేకపోవడమేమిటి.. నువ్వు అనుకున్నదంతా నాకు వినిపించింది. ఆ చెప్పేదేదో కాస్తంత వివరంగా చెప్పొచ్చుగా'' అంది పార్వతమ్మ.

''వదినా నీకు నిజం చెప్పకపోతే నా మనసు ఊరుకోదు. అసలే నువ్వు అమాయకురాలివి'' అని అటూ ఇటూ చూసి గొంతు స్వరం తగ్గించి అంది.

''సునీత, శ్రీదేవి కలిసి ఎక్కడికెళ్లారనుకుంటున్నావు?''

''స్నేహితురాలి పెళ్లిచూపులకని...''

''అబ్బా... వదినా అది నిన్నటి మాట. ఈరోజు సునీత శ్రీదేవి తోడు తీసుకుని అద్దె ఇల్లు వెతుక్కోవడానికి వెళ్లింది'' ఒక రహస్యం గుట్టు విప్పినట్టుగా ఊపిరి పీల్చుకుంది సుభద్రమ్మ.

''అద్దె ఇల్లా? ఎవరికి?''

''ఎవరికో అయితే నాకెందుకు ఇంత బాధ. ఈ విషయం నీకు చెప్పాలా? వద్దా? అని కూడా ఆలోచించాను. కానీ తొండముదిరి ఊసరవెల్లి అవుతున్న చందాన ఉంది నీ కోడలుపిల్ల వ్యవహారం. పెళ్లయ్యి కాపురానికొచ్చి ఆరు నెలలు కూడా కాలేదింకా. అప్పుడే ఎన్నెన్ని మాటలు, నీమీద ఎన్నెన్ని నిష్ఠూరాలు. మీకు దూరంగా అద్దె ఇల్లు తీసుకుని వేరే కాపురం పెడతానంది. ఇలా అన్నానని నన్ను తిట్టుకున్నా ఫర్వాలేదు. కానీ వదినా నీ కోడల్ని చూస్తే నా ఒళ్ళు భగ్గుమంటూ మండిపోతోంది'' అని పార్వతమ్మ వైపు చూసింది సుభద్రమ్మ. మబ్బులు దట్టంగా కమ్మేస్తే నిండు ఆకాశం చీకటిని అలుముకుని వర్షించడానికి సిద్ధంగా ఉన్నట్టుంది ఆమె వదనం.

లోలోపల నుంచి తన్నుకొస్తున్న పైశాచికానందాన్ని అదిమిపట్టి బాధగా చెప్పింది సుభద్రమ్మ.

''వదినా! ఈ రోజుల్లో మన సొంత వారిని కూడా నమ్మరాదు. నీ కోడలెంతో బుద్ధిమంతురాలని, చదువుకున్న గొప్పింటి పిల్లని నెత్తిమీద పెట్టుకుని చూసుకున్నావు. ఇప్పుడు చూడు ఏమైందో...?''

''వదినా ఈ విషయం నీకెవరు చెప్పారు?'' నూతిలోంచి వస్తున్నట్టుంది పార్వతమ్మ స్వరం.

''ఎవరో పరాయివాళ్లు చెబితే నేనూ నమ్మను. మొన్న నువ్వు షాపింగ్‌కెళ్లిన రోజు సునీత స్వయంగా నన్ను పిలిచి, పిన్నిగారూ! ఎక్కడైనా మీకు తెలిసిన వాళ్ల ఇల్లు ఖాళీ అయితే చెప్పండి అంది. దాంతో నాకు అనుమానం కలిగి నెమ్మదిగా అడిగాను. ఈ విషయాలన్నీ చెప్పింది. ఏమిటో వదినా మనమెంత ప్రేమగా చూసినా అవతల వాళ్ల నిలబెట్టుకోవద్దూ'' అని బాధగా నిట్టూర్చి సుభద్రమ్మ వెళ్లడానికి సిద్ధపడి ''వదినా! ఎందుకైనా మంచిది, ఈ విషయం అబ్బాయికి తెలుసో లేదో కనుక్కో. అతనే సర్ది బుద్ధి చెబుతాడు. అంతేకానీ కోడలుపిల్ల, నువ్వు దెబ్బలాడుకోకండి'' అంటూ తను చెప్పవలసింది పూర్తయినట్టుగా చల్లగా జారుకుంది.

★ ★ ★

రెండుమూడు రోజుల నుంచి పక్కింట్లో పెం...

అనపర్తి సీతారాము

జరుగుతోందో తెలియక సుభద్ర[...]మ్మ మనసు కుడితిలో పడి[...] ఎలుకలా కొట్టు కులాడుతోంది. ఇంటిముంద[...] కాలుకాలిన పిల్లిలా తి[...]గుతూ ఏమైనా మాటలు, కేకలు వినబడతాయ[...] చెవులు రిక్కించి వింటో[...]ది. లోపల వాతావరణం ప్రశాంతంగా ఉందని [...]లిశాక ఆమె మనసులో కల్లోలం మొదలవుతోంది. సమయానికి సునీత క[...]డా కనిపించలేదని అత్తాకోడళ్లని కలిపి నోటి నిండా తిట్టుకోని క్షణంలేదు.

సరిగ్గా అప్పుడే వీధి తలుపు [...]రచి బయటకొచ్చి నవ్వుతూ పలకరించేసరికి పోయిన ప్రాణం తిరిగొచ్చినట్ట[...]యింది సుభద్రమ్మకి, సునీతని చూసి

''బావున్నారా పిన్నిగారూ!''

''ఆ! నీకోసమే అనుకుంట[...]న్నాను. రెండు రోజులు నువ్వు కనిపించకపోయేసరికి ఏదోలా ఉంది నాకు'' అంటూ గబగబా లోపలికి [...]చ్చేసింది.

''చాలా నీరసంగా కనబడు[...]న్నారు. ఒంట్లో బాగాలేద[...]ండీ?'' ప్రేమగా అడిగింది సునీత.

''అయ్యో! నేనేమైపోయినా పట్టించుకున్నవారు లేరు. రెండు రోజుల నుంచి ఒకటే జ్వరంగా ఉం[...] తిండి తినాలనిపించడం[...]దు. కంటిమీద కునుకు రావడంలేదు. ఏంచేయ[...] ఆ దేవుడే నన్ను ఒంట[...]వాన్ని చేసేశాడు. అసలు నా కోడలు నీలాగ నెమ్మ[...] పిల్లైతే నా కొడుకు వన్నొ[...]లి వెళ్లిపోయేవాడా?!'' అని పమిటచెంగుతో [...]ళ్లొత్తుకుంది.

''పిన్నీ బాధపడకండి. మ[...]క్కసారి నన్ను మీ కూ[...]రు లాంటిదాన్నని అన్నారుగా. అల[...] చూసుకోండి'' అని సుభద్రమ్మకి ధైర్యం చెప్పి కూర[...]బెట్టి తనూ కూర్చుంది సునీత.

''నా తల్లీ! నువ్వే నయం. ఇ[...]తకూ మీ అత్తగారేది?''

''అత్తయ్య, మామయ్య కలి[...] డాక్టర్ దగ్గరకెళ్లారు''

''ఎందుకో?'' సుభద్రమ్మ గొంతులో వెటకారం ధ్వనించింది.

''నడుస్తున్నా, ఏదైనా పనిచే[...]నా ఒళ్ళు తూలి అత్తయ్యకి తల బరువెక్కి కళ్ళు [...]రుగుతున్నాయిట. బీపీ అన్న అనుమానంతో [...]కెళ్లారు'' అంది సునీత.

సరైన సమయంలో వచ్చిన[...]దుకు తనను తాను ఆ క్షణం అభినం[...]చుకోకుండా ఉండలేకపోయింది సుభద్రమ్మ. సునీతకు దగ్గరగా [...]జరిగి చెప్పింది.


''పిచ్చిపిల్లా! ఇంటిపని, వం[...] పని అంతా నువ్వే చేసుకుంటావ[...] ఇదంతా మీ అత్తయ్య వేసిన ఎత్తు. అవి[...]నంతా నాటకం. ఆ ఎత్తుకి పై ఎత్తు నువ్వూ వెయ్యల[...] ఏమిటీ, ఏదైనా సలహా కావాలంటే నన్నడుగు''

''నిజమే సుమండీ. అత్[...]యని చూస్తే బాగానే ఉంటోంది. చలాకీగా తిరుగుత[...], గడగడా మాట్లాడేస్తుంటుంది. ఈవిడకి జబ్బేమిటని [...]లోచిస్తే సరిగ్గా ఇదే అనుమానం నాక్కూడా వచ్చింది''

అంత తొందరగా సునీతలో [...]మార్పు వస్తుందని ఊహించలేదు సుభద్రమ్మ. ఎంతైనా ఈ[...] కాలం పిల్లకదా తన మాటలకి వెంటనే ఆకర్షితమైంది అన[...]సున్నదే కానీ అతి దగ్గరలో ప్రమాదం పొంచి ఉందని గ్రహి[...] లేకపోయింది.

''సునీతా! మీ ఆయన నిన్నే[...]నా అడిగాడా?''

''నన్నేమీ అడగలేదండి. ఏం [...]జరిగింది?''



''నీ స్నేహితురాలి పెళ్లి చూపులకని శ్రీదేవితో కలిసి నువ్వటు వెళ్లగానే ఆరోజు మీ ఆయనొచ్చాడు ఇంటికి. అబ్బాయితో మీ అత్తయ్య నీ గురిం[...] ఎన్ని చెప్పిందనుకున్నావు. ఇల్లు విడిచి ప్రతిరోజూ ఇలాగే తిరుగుతావంది. నీకు మగస్నేహితులు కూడా ఉన్నారని, వారితో కలిసి సినిమాలకి షికార్లకి వెళ[...]వని... అబ్బబ్బా! ఇక నా నోటితో నేను చెప్పలేనమ్మా. అబ్బాయి మంచివాడు కాబట్టి, నిన్ను అర్థం చేసుకున్నాడు కాబట్టి సరిపోయింది.

కానీ మీ ఆయన కూడా అందరిలాంటివాడే అయితే ఈ వేళకి నీ కాపురం ఏమయ్యేది? ఒక్కసారి నువ్వే ఆలో...'' పక్క గది తలుపు తెరుచుకుని ఎవరో బయటికొచ్చినట్టయి తలెత్తి యధాలాపంగా చూసి అవాక్కయిపోయింది.

తెరిచిన నోరు తెరిచినట్టే ఉండిపోయింది. చేష్టలుడిగి దాదాపు శిలావిగ్రహమైపోయింది సుభద్రమ్మ.

## ప్రీతి టాలెంట్

వెనక ఏ బ్యాక్ గ్రౌండ్ లేకుండా, గాడ్‌ఫాదర్స్ ఎవరూ లేకుండా ముంబయ్‌లో ఒంటరిగా వుంటున్న మీకు ఇంత స్టార్‌డమ్ ఎలా వచ్చిందీ అని ప్రీతీ జింటాని అడిగితే- వెంటనే చిరునవ్వుతో-

"ఈ లోకంలో ఎవరికి ఎవరూ సొంతం కాదు, ఎవరూ తోడు కాదు. నా టాలెంట్ నాకుంది. దానికి ఎవరి సపోర్టో నాకెందుకు? నాకలాంటివి ఇష్టం వుండవు కూడా" అంటూ ధైర్యంగా జవాబిచ్చింది ప్రీతీ జింటా!

నిజమే! ఎవరుండి ఏం చేస్తారు? ఎవరి టాలెంట్ వాళ్లదే(?)

-రాధ

అప్పటివరకూ పక్కగదిలో కిటికీ పక్కనే నిలబడి సుభద్రమ్మ సంభాషణంతా విని కోపంతో ఇక తనను తాను నిగ్రహించుకోలేక ఉన్న ఫళంగా తలుపు తెరుచుకుని బయటికొచ్చి చెంద్రనిప్పులు చెరుగుతున్న కళ్లతో చూసింది పార్వతమ్మ.

ఎదురుగా ఎప్పటిలా చెరిగిపోని చిరునవ్వుతో తననే చూస్తున్న సునీతను చూసి జరిగినదేమిటో అర్థం చేసుకుంది సుభద్రమ్మ. దాంతో సిగ్గుతో, అవమానభారంతో ఒళ్ళు చచ్చిపోయినట్టయి ఏంచేయడానికీ తోచలేదు.

తర్వాత ఎక్కడలేని బలాన్ని రెండు కాళ్లలోకీ తెచ్చుకుని రెండు మూడు అంగల్లో ఇల్లు చేరుకుని వెంటనే తలుపులు బిగించేసుకుంది.

నిండుగా కళకళలాడుతున్న కుటుంబంలో కలతలు రేపి, ముక్కలు చేసి విర్రవీగుదామనుకున్న సుభద్రమ్మ పైశాచికానందానికి ఒక పథకం ప్రకారం కళ్లెం వేసి తెలివిగా బుద్ధి చెప్పిన కోడలుపిల్ల సమయస్ఫూర్తిని, నేర్పుని ఎలా అభినందించాలో తెలియక మాటలకందని మమకారంతో, వ్యక్తం చేయలేని ప్రేమతో సునీతను గాఢంగా హృదయానికి హత్తుకుంది పార్వతమ్మ.

అత్తాకోడళ్ల మధ్య చిచ్చు రగిల్చి, కళ్లెదుటే వారు విభేదాగ్నితో రగిలిపోతుంటే వినోదాత్మకంగా తిలకించి, ఆనందించే సుభద్రమ్మలు ఎందరో ఉన్నారీ లోకంలో.

మరి సునీత లాంటి కోడళ్ళు ఎంతమంది ఉన్నారు?